76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆజాదికా అమృత్ మహోత్సవాలు సందర్భంగా ఆశయ యూత్ అసోసియేషన్, సర్వేజన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడునని, దీనికి జూనియర్ విద్యార్థులు 8, 9, 10 సీనియర్ ఇంటర్ డిగ్రీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆశయ సంస్థ నిర్వాహకులు తెలిపారు. గురువారం ఓ సమావేశంలో అశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ఈ నెల 13న చీపురుపల్లి కస్పావీధి సత్యరామా డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం 9.00గంటలకు ఈ పోటీలో స్వాతంత్ర్య కోసం ఉద్యమంలో పోరాడిన దృశ్యాలు వేయవలెనని తెలిపారు. కలర్స్ తెచ్చుకోవాలని, చార్టులు సంస్థ ఇస్తుందని అన్నారు. అలాగే దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులు గురించి. వేయవలెనని, విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కాగలరని, వేసిన దాన్ని టీచర్స్, సోషల్ మీడియాలో స్టూడెంట్ గ్రూప్ లో షేర్ చేయవలెనని పేర్కొన్నారు.

పినతాడవాడ లో మన దేశం మన భూమి కార్యక్రమం

ఎంపీడీవో డిడి స్వరూప రాణి

విశాలాంధ్ర-దెంకాడ: ఆజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీవో డిడి స్వరూప రాణి దెంకాడ మండలంలోని పినతాడివాడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పంచ ప్రాణి ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పాఠశాలను పరిశీలించి పిల్లలతో మాట్లాడి భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా భోజనం రుచిచూచారు సంతృప్తి చెందారు. అనంతరం వెదుళ్లవలస గొడ్డుపాలెం పాఠశాలలను సందర్శించి పిల్లలకు వామ్స్ టాబ్లెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణరావు పంచాయతీ కార్యదర్శి జగదీష్ అటవీశాఖ అధికారులు ఉపాధి హామీ అధికారి వెంకట్రావు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్య కళాశాల విద్యార్థి పల్లవి కి అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థిని ఎస్. పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్ మరియు కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో బంగారు పతకాలను, వెండి పతకాలను సాధించినందుకు గాను కళాశాలలో కోచ్ చల్లా రామును, పల్లవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ అయిన కేసలి అప్పారావ్ మరియు సెట్విజ్ మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ యొక్క జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి అయిన రామగోపాల్ విచ్చేశారు. ఈ కార్యమానికి విచ్చేసిన కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు అతిథులు చే చల్లా రాము ను పల్లవిని ఘనంగా సత్కరించారు. సభలో శశి భూషణ రావు మాట్లాడుతూ పల్లవి లాంటి వారిని ఈ కళాశాల నుంచి ఎంతో మందిని చూడాలని కోరారు. అప్పారావు,రామ్ గోపాల్ మాట్లాడుతూ జిల్లా తరుపున కూడా పల్లవికి ప్రోత్సాహం వుంటుందన్నారు. చల్లా రాము మాట్లాడుతు గత ఐదు సంవత్సాలుగా చేసిన కృషికి ఫలితం దక్కిందని అన్నారు. అందరూ పల్లవి భవిష్యత్‌లో ఇంకా ఎన్నో పతకాలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకోని రావాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ సత్య వేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



విశాలాంధ్ర-గరివిడి: పట్టణంలో యుటిఎఫ్ ఆఫీస్ లో 50వ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీయూటీఎఫ్)ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్ ఆవిష్కరించారు, అనంతరం పతాక గేయాలను ఆలపించి స్వీట్స్ పంపిణీ చేసారు. జాతీయ విద్యా విధానంలో లోపాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీసాల అప్పలనాయుడు, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు బి. రాజశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మీసాల రవికుమార్, సూరి శ్రీనివాసు, మండల బాధ్యులు, గిడిజాల లక్ష్మణ,బి. బంగార్రాజు, ఎం. రఘునాథరాజు, ఐక్య సత్యనారాయణ, ఎ. కనకేశ్వర రావు, కె. వై. శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడి మాటలు నమ్మే పరిస్థితి లేదు

జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: 2004 ఎన్నికల ముందుచంద్రబాబు నాయుడు తోటపల్లి ప్రాజెక్ట్ బూటకపు శంకుస్థాపన చేశారనీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, 90 శాతం పనులు పూర్తిచేసిన తోటపల్లి రిజర్వాయర్ కు కనీసం 10 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా 2014లో ప్రారంభోత్సవం చేశారని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మీడియా తో మాట్లాడారు. ప్రాజెక్టుల పర్యటనకు జిల్లాకు విచ్చేసిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తాము ముందుగా చెప్పిన విధంగానే తోటపల్లి ప్రాజెక్ట్ తానే పూర్తిచేశానని చెప్పుకున్నారన్నారు. 2014 ఎన్నికల అనంతరం తోటపల్లి పనులు 10శాతం మాత్రమే మిగిలి వున్నాయనీ,వాటిని పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని బొత్స సత్యనారాయణ కొత్త ప్రభుత్వానికి సూచించారని గుర్తుచేశారు. తాను అధికారం లోకి వస్తే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న మాటలు గమనిస్తే గతంలో ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రజల్ని మోసం చేసి తన కొడుక్కి ఉద్యోగం ఇచ్చాడని రాష్ట్ర ప్రజలు ఎవరు చంద్రబాబు మాటలను విశ్వసించే పరిస్థితులు లేవని తెలిపారు. పార్వతీపురం ప్రాంతంలో 200 పడగల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్న మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని స్థల సేకరణ జరుగుతుందని మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఐటీడీఏ పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న కురుపాం ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి , పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు పైన చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ వారు ఆ ప్రాంత ప్రజలకు ఎంతగానో సేవ చేస్తున్నారని వారి పైన ఆడిపోసుకోవడం సరికాదని అన్నారు. వాలంటీర్ వ్యవస్థకు తాను వ్యతిరేకం కాదంటూనే ఆ వ్యవస్థను తప్పు పట్టే విధంగా వ్యక్తిగత సమాచారం సేకరిస్తుందనే నిందలను మోపుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు మేరకే వారి పని చేస్తున్నారనీ, అని ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు సరికావని ప్రస్తావించారు.

బీఎల్ఓ యాప్‌లో ఓటర్ల వెరిఫికేషన్

ఇంచార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితాను హౌస్ టు హౌస్ ఫిజికల్ వెరిఫికేషన్ ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని ఇన్చార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు తో ఓటర్ల జాబితా సవరణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశం అనంతరం ఇన్చార్జ్ కలెక్టర్ ఆర్.ఓ లతో మాట్లాడుతూ అర్హత ఉండి ఓటరుగా నమోదు కాని వారి నుండి ఫారం 6 తీసుకొని ఓటరుగా చేర్పించా లన్నారు. డూప్లికేట్ ఓటర్లు, మరణించిన వారు, బదిలీ అయిన వారు తదితరు ఓటర్ల వివరాలను భౌతికంగా వెరిఫై చేసి బి.ఎల్.ఓ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ గడువు ముగుస్తున్నందున సెలవుల్లో కూడా బి.ఎల్.ఓ లు పని చేసేలా చూడాలన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ గణపతి రావు, ఆర్.డి.ఓ లు సూర్యకళ, అప్పారావు, ఎస్.డి.సి లు నూకరాజు, సూర్యనారాయణ, ఎడి సర్వే తదితరులు పాల్గోన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో జమ్ముపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఏర్పడు ప్రయోజనాలు రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. కురుమనెల్లి శ్రీనివాసరావు తన సొంత పొలంలో 20 ఎకరాలు విస్తరణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారు. బ్రహ్మాస్త్రం తయారీ గురించి ప్రకృతి వ్యవసాయ కార్యకర్త కె.సూర్య కుమారి దీని ఉపయోగాలు ఈ సందర్భంఆ పలువురు రైతులకు వివరించారు. తయారు చేయు విధానం: ఐదు రకాల ఆకులను రెండు కేజీలు, జిల్లేడు 2 కేజీలు, జామ 2కేజీలు, వేపాకులు 2 కేజిలు, సీతపలం 2కేజిలు, బొప్పాయి 2కేజిలు తీసుకోవాలి అలాగే ఒక పాత్ర తీసుకొని అందులో15 లీటర్స్ ఆవు మూత్రం పోసి పొయ్యి పైన మరగబెట్టాలని పేర్కొన్నారు. అందులో మనం తీసుకున్న ఐదు రకాల ఆకులు వేసి మరగబెట్టాలన్నారు. మూడు పొంగులు వచ్చేవరకు తర్వాత 48 గంటలు చల్లార్చి వడపోసుకుని పంటలపై పిచికారి చేసుకోవాలి ఇది పచ్చ పురుగు నివారణకు దొంగల పురుగు శనగ పచ్చ పురుగు వారిపట్ల ఆకు చుట్టుపురుగు నివారణకు బాగా పనిచేస్తుంది. 100లీ. నీటికి ఐదు లీటర్ల బ్రహ్మాస్త్రం కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతోష్ కుమార లక్ష్మి రై తులు పాల్గొనడం జరిగింది.

సీతం కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. వీటిలో భాగంగా జస్ట్ ఎ మినిట్ ప్రోగ్రాం, చదరంగం, థగ్ ఆఫ్ వార్, వృక్షాసనం వంటి పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్నది మనదేశంలోనే అని మీరంతా కష్టపడి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఉన్న దాగి ఉన్న శక్తిని బయటకి తీసుకురావడానికి ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మొదటి సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన లో చేరిన మాజీ మంత్రి పడాల అరుణ

ఆహ్వానం పలికిన పవన్ కల్యాణ్

విశాలాంధ్ర-గజపతినగరం : మాజీ మంత్రి పడాల అరుణ జనసేన పార్టీలోకి చేరారు. ఇంతకు పూర్వం జనసే నాని తో కలిసి చర్చించారు ఈ మేరకు గురువారం విశాఖ వారాహి యాత్రకు వచ్చిన పవన్ సమక్షంలో తన అనుచరులతో కలిసి పార్టీ కండువా వేసుకున్నారు పదవులను ఆశించకుండా పార్టీ కోసం పనిచేయడానికి వచ్చానని నాతో చెప్పారు రా అరుణమ్మ అని నేను ఆహ్వానించా నని జనసేనని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు గజపతినగరం ప్రాంతం అభివృద్ధి కోసం ఎవరు ముందుకు వచ్చిన వారిని ఆహ్వానించేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు రానున్న రోజుల్లో అధికార పార్టీ అక్రమాలపై జనసేన పోరాడాలన్నారు అనంతరం అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు వ్యతిరేకంగా పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటంలో తాను భాగస్వామ్యం కావాలనే పార్టీలోకి చేరానని అన్నారు విజయనగరం నాయకులు యశస్విని నాయకత్వం లో తాను ఓ సైనికురాలుగా పని చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గజపతినగరం జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

కమిషనర్ బాలాజీ ప్రసాద్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ కోరారు. నగరపంచాయతీ కార్యాలయంలో వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపంచాయతీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేవిధంగా చూడాలని కోరారు. వీధి లైట్లు నిర్వహణ, నీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వెంగళరాయసాగర్ 19యల్ కాలువ పనులు చేపట్టాలి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న రైతులకు సాగునీరు అందించేందుకు వెంగళరాయ సాగర్ 19 ఎల్ కాలువ లో పూడిక తీత పనులు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన డిమాండ్ చేశారు.గురువారం మండలం దిబ్బగుడ్డివలస గ్రామంలో గల 19 ఎల్ ను,మరియు గ్రామం వైపు పోవు సీతయ్యపేట, రాజుపేటకు పోయే రోడ్డును టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన పరిశీలించారు.వెంగళరాయ సాగరం నుండి వచ్చేటటువంటి సాగు నీరు బొబ్బిలి మండలం దిబ్బగుడ్డివలస గ్రామంలో గల 19 ఎల్ గుండాప్రవహించిపాతబొబ్బిలి,గొల్లపల్లి,కోమటిపల్లి తదితర గ్రామాలకు పంటచేలకు నీరును అందిస్తూఉండేదని.ఈ యొక్క19 ఎల్ కాలువ గత సంవత్సరం నుంచి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సరైనటువంటి మెయింటెనెన్స్ చేయించక పిచ్చి మొక్కలు, తుంగతో నిండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ వైపు గత ఐదు రోజుల క్రిందట ఇరిగేషన్ అధికారులు సాగు నీటిని విడుదల చేసిన ఈరోజు వరకు కూడా ఒక్క చుక్క కూడా నీరు ప్రవహించక రైతులందరూ నానా అవస్థలు పడుతూ ఇబ్బందులు పడడం జరుగుతుందీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ప్రభుత్వ తీరుపై ఈ ప్రదేశాన్ని రైతులతో కలిసి ప్రత్యక్షంగా సందర్శించి వీడియో రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం స్పందించి ఈ కాలువలో పూడికలు తీయించి రైతుల కష్టాలు తీర్చవలసిందిగా తెలుగుదేశం పార్టీ తరపున ఈ వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. తదుపరి ఇదే గ్రామంలో నుండి సీతయ్యపేట వయా రాజుపేటకు పోయే రోడ్డు గుమ్ములు,గుంతలతో చాలా అధ్వానంగా తయారై ప్రజలయొక్క రాకపోకలకు నానా అవస్థలు పడవలసి వస్తుందని తెలుసుకొని ఆ రోడ్డును కూడా సందర్శించి ఈ రోడ్డును కూడా ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

నులిపురుగుల నివారణకు కృషిచేయాలి

ఇమ్యూ నైజేషన్ అధికారి అచ్యుతకుమారి

విశాలాంధ్ర-భోగాపురం : పిల్లలలో నులిపురుగులు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, మంచి పరిశుభ్రత అలవాట్లను పిల్లలకు నేర్పించాలని జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి అచ్యుతకుమారి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము సందర్భంగా ఆమె గురువారము మండలంలో పర్యటించి పరిశీలించారు. పోలిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంగన వాడి కేంద్రం పిల్లలకు,రావాడ పాఠశాల విద్యా ర్థులకు నులిపురుగులు నివారణ మాత్రల పంపిణీనీ పర్యవేక్షించారు.తరుచూ విద్యార్థులకు రక్తహీనతకు గురి అవుతున్నరని దీని వలన కొన్ని రకాల వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు.పరిశుభ్రత పాటించాలని భోజనము చేసే ముందు చేతులు శుభ్రము చేసుకోవాలన్నారు.దీని వలన అనేక రోగాలకు దూరముగా ఉండవచ్చని పిల్లలకు సూచించారు.వైద్యాదికారి తిరుపతి స్వామి మాట్లాడుతూ మండలము లో 10,375 మంది చిన్నారులకు,విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 96.5 శాతము మేర లక్ష్యాలను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డి పి హెచ్ ఎన్ ఒ.సత్యవతి.,డి.ఈ.ఈ.రత్నకుమారి, వైద్యాధికారి తిరుపతి స్వామి,పోలిపల్లి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకే డోర్ టు డోర్ సర్వే వెరిఫికేషన్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో ఓటరు లిస్టు వెరిఫికేషను, ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిబంధనల మేరకు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇంటింటి ఓటరు సర్వే పై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లాలో జరుగుతున్న డోర్ టు డోర్ సర్వే వివరాలను తెలియజేస్తూ జిల్లాలో 2,74,327 డోరు నెంబర్లు గలవని వాటిలో 1,38,055 డోర్ నెంబర్లు బూత్ లెవల్ అదికారులు వ్యక్తిగతంగా పరిశీలన పూర్తయిందని, 2,245 డోర్ నెంబర్లు బిఎల్ఒ యాప్ నందు వెరిఫికేషన్, పూర్తయినట్లు తెలిపారు. జిల్లాలో 18 సంత్సరాలు నిండిన యువత 4,072 మంది ఉండగా 4,020 మంది నుండి ఓటరు నమోదుకు ధరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెండు సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఒకే డోరు నెంబరులో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వివరాలు, నూరు సంవత్సరాలు దాటిన వారి వివరాలు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగు అధికారులు, మండల అధికారులు, బూత్ లెవల్ అధికారులతో నిత్యం మాట్లాడుతూ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్.గోవిందరావు, హెచ్ సెక్షన్ సూపరెంటెండెంటు డి.రవికుమార్ పాల్గొన్నారు.

కోటిపాం రెండవ రోజు నా భూమి నా దేశం



విశాలాంధ్ర-కొమరాడ: కోటిపాం రెండవ రోజు నా భూమి నా దేశం కార్యక్రమం మండలంలో కోటిపాం గ్రామపంచాయతీలో జడ్పీహెచ్ హై స్కూల్ దగ్గర రెండవ రోజు నా భూమి నా దేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటిపాం సర్పంచ్ సుంకర సుగుణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పర్యావరణ రక్షించేందుకు మన పర్యావరణం మనమే కాపాడుకోవాలని చుట్టుపక్కల పరిసరాలు ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని విధిగా పెంచాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం ఆజాద్గా అమృత మహోత్సవ వేడుకల్లో నిర్వహించుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఎంపీడీవో ఎం మల్లికార్జున మాట్లాడుతూ గురువారం ఎనిమిది పంచాయతీల్లో ఘనంగా నా భూమి నా దేశం నిర్వహించారు ఆయన తెలిపారు ఆగస్టు 15 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రతిరోజు 8 పంచాయతీలో నిర్వహించేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మగవాపు చంటి ఎంపిటిసి సభ్యురాలు కే పార్వతి పంచాయతీ కార్యదర్శి హేమలత ఫీల్డ్ అసిస్టెంట్ రవణమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై జగన్ సర్కారు నిర్లక్ష్యం

విశాలాంధ్ర-పాలకొండ: ప్రాజెక్టులపై జగన్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తుందని, దీని కారణంగా రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా పర్యటన నేపథ్యంలో పాలకొండ లోని కార్గిల్ జంక్షన్ వద్ద రోడ్ షో నిర్వహించిన అనంతరం గురువారం ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అరాచక పాలన సాగిస్తోందని, నీటి వనరులు అవసరమైన ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని అన్నారు. అలాగే పాలకొండ నియోజకవర్గం వెనుకబడి ఉందని, దీనిని అభివృద్ధి పథంలో నడిపించాలని, రానున్నది మంచిరోజులు అని అన్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గండి రామినాయుడు, జి. సంతోష్, కె. అప్పలనాయుడు, కె. యోగిత, కరణం వరహాల నాయుడు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బూర్జ మండలంలోని ప్రవేశించారు.

పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గలపాలకొండ గిరిజన బాలురు పోస్టుమెట్రిక్ హాస్టలుకు సొంత భవనం నిర్మించాలని కోరుతూ గురువారం పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఏ డిడి శ్రీనివాస్, ఏటిడబ్ల్యు ఓ మంగ వేణికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాలకొండ గిరిజన బాలురు పోస్టుమట్రిక్ హాస్టల్ విద్యార్థులు సొంత భవనం లేక వేర్వేరు ప్రైవేట్ భవనాలలో అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలికసదుపాయలు లేక ఇన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నప్పటికి ప్రభుత్వ ఐటిడిఏ అధికారులు కనీసం చిత్తశుద్ధితో సొంత భవనం నిర్మించకపోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం 215 మంది విద్యార్థులు రెండు భాగాలుగా వేరువేరు బిల్డింగ్లలో ఉంటున్నారని తెలిపారు. ఈ బిల్డింగ్లలో కనీసం త్రాగునీరు, మరుగుదొడ్లు, స్థానానికి నీరు కూడా లేకపోవడంతో విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు సందర్శించిన ప్రతిసారి హెచ్ డబ్ల్యు లతో మాట్లాడి పోవడమే తప్ప మా గోడు వినుకునే పరిస్థితి లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. కావున వెంటనే సొంత భవనం నిర్మించుటకు స్థలము నిధులు కేటాయించి భవనం పనులు పూర్తిచేయాలని మరియు హాస్టల్ సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లించి, వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపై సీతంపేట డిడి పార్వతీపురం డిడి తో ఫోను ద్వారా మాట్లాడించగా కొంతమంది విద్యార్థులను మరొక ప్రాంతానికి తరలించే ప్రయత్నంలో ఉన్నామని పార్వతీపురం డిడి తెలపగా, అదేలా సాధ్యమని దానివల్ల మధ్యలో విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వాపోయారు. కనీసం తాత్కాలిక భవనమైన కేటాయించి అందరి విద్యార్థులను ఒకే చోట హాస్టల్ ఏర్పాటు చేసే విధంగా పనులు చేపట్టాలనిడిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.సింహాచలం కమిటీ సభ్యులు ఎస్.హరి పాల్గొన్నారు.

పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర-బెలగాం: పిల్లలందరూ నులిపురుగులు నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పార్వతీపురం పురపాలక పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రల వలన ఏవిధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తన పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో బడికి వెళ్లే పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. జిల్లా కలెక్టర్, విద్యార్థిని, విద్యార్థుకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాదరావు, డాక్టర్ డి.భాస్కరరావు, డా. విజయ మోహన్, డా. పి. లావణ్య, వై. యోగేశ్వర రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు : భార్య మృతి

విశాలాంధ్ర-బెలగాం: దేవుని దర్శనానికి వెళ్తున్న భార్యా భర్తలను లారీ ఢీకొనడంతో భార్య అక్కడికక్కడే మృత్యువాత పడింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి. బొబ్బిలి చిన్న దేవాంగుల వీధికి చెందిన కొత్తకోట అమూల్య(30) కు అదే వీధికి చెందిన పొట్నూరు దినేష్ తో రెండు నెలల క్రితం వివాహమైంది. దినేష్ హైదరాబాద్ ఆప్టమ్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం హైదరాబాద్ నుండి బొబ్బిలి వచ్చి తన భార్య అమూల్యను జోగులడుమ్మ గ్రామం నుండి తీసుకొని సీతానగరం గ్రామం గుడిలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి బైక్‌పై వెళ్తుండగా గుచ్చిమి గ్రామం శివాలయం వద్దకు వచ్చేసరికి పార్వతీపురం నుండి బొబ్బిలి వైపు వస్తున్న లారీ వెనుక నుంచి బైక్‌ను ఢీకొనడంతో దినేష్ కు స్వల్ప గాయాలవ్వగా అమూల్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ లో అమూల్యను ఆసుపత్రికి తీసుకు వస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. దినేష్‌కు జిల్లా ఆసుపత్రిలోని వైద్యులు చికిత్స అందించారు. ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

మూడు వార్డుసభ్యులకు ఒకే నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట గ్రామపంచాయతీలోని 1,7వార్డు స్థానాలకు, లచ్చయ్యపేటలోని 6వార్డు సభ్యునికి చెందిన ఎన్నికకు జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో ఒకే ఒక్క నామినేషన్ వచ్చినట్లు ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. జోగమ్మపేటలో రెండువార్డు సభ్యుల స్థానాలు ఎస్టీ జనరల్ కు కేటాయించగా అక్కడ ఎస్టీఓటర్లు పూర్తిగా లేక ఒక్క నామినేషన్ కూడా రాలేదని ఎన్నికల అధికారి ఈఓ పిఆర్డీ వర్మ తెలిపారు. లచ్చయ్యపేటలోని ఆరవ వార్డు జనరల్ కు కేటాయించగా బత్తుల గౌరీ వరప్రసాద్ ఒక్కరే నామినేషన్ వేసినట్లు అక్కడ ఎన్నికల అధికారి అయిన ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ పవన్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్క్రూటినీ ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు మురళి, కిరణ్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

పిల్లలు నులిపురుగుల మాత్రలు వాడాలి

విశాలాంధ్ర-కురుపాం: 1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఏడాదికి ఓమారు నులిపురుగుల మాత్రలను తప్పనిసరి గా వేసుకోవాలని మొండెం ఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ సూచించారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మొండెం ఖల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 85మంది చిన్నారులకు నులిపురుగుల మాత్రలను వేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

మామిడి ప్రసాద్ నాయుడు, చింతల తవిటి నాయుడు టిడిపిలో చేరిక



విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో టిడిపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం పర్యటనకు వచ్చారు. ఈ పర్యటన భాగంగా మక్కువ మండలంలో ప్రముఖ న్యాయవాది మాజీ వైసిపి నేత మామిడి ప్రసాద్ నాయుడు సిపిఎం కార్యదర్శి చింతల తవిటి నాయుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షలో టిడిపి కండువా కప్పుకున్నారు మామిడి ప్రసాద్ నాయుడు రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి గుల్ల వేణుగోపాలనాయుడు మామిడి ప్రసాద్ నాయుడు చింతల కవిత్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యాప్రగతిపై దృష్టి పెట్టాలి : పీవో కల్పనకుమారి



విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ పరిధిలోగల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల విద్యాప్రగతిపై దృష్టి పెట్టాలని అన్నారు. గురువారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. బోధన సక్రమంగా సాగాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. "స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి" స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఐటిడిఎలో ఘనంగా నిర్వహించాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే సర్టిఫికెట్లను తయారుచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో లిల్లీరాణి, ఏటీడబ్ల్యువోలు మంగవేణి, కృష్ణవేణి, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, డీడీ సెక్షన్ సూపరిండెంట్ దేశ్, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్, పీఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు అభినందనీయం : ఉప సభాపతి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సామాజిక బాధ్యతతో ఎన్.సి.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం రామనారాయణం ప్రాంగణంలో ఎన్.సి.ఎస్ చారిటబుల్ ట్రస్టు, మహేంద్ర ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీజన్ మారుతున్నందున ఇక్కడ పిల్లలకే కాక, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకూ ఆరోగ్య తనిఖీలు అవసరం అన్న ఉద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అవసరమైన మందులు కూడా ఉచితంగా ఈ శిబిరంలో ఇస్తున్నట్లు చెప్పారు. సమాజానికి మేలు చేయాలన్న దృక్పథంతో నారాయణం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎప్పటినుంచో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని.. ఎక్కడైనా ఆలయ నిర్మాణాలు జరిగితే విరివిగా విరాళాలు ఇస్తుంటారని గుర్తు చేశారు. చారిటబుల్ ట్రస్టుతో తమ సేవలను మరింత విస్తృతం చేశారని చెప్పారు. తండ్రి కోరికను గౌరవించి, సువిశాల రామనారా యణం ప్రాంగణాన్ని నిర్మించి, రాష్ట్రంలోనే విజయనగరానికి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. వేద పాఠశాలను కూడా నెలకొల్పారని తెలిపారు. సమాజహిత కార్యక్రమాలకు ఎమ్మెల్యేగా తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నారాయణం శ్రీనివాస్, డాక్టర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెదబాబు యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ ఫైనల్స్

విశాలాంధ్ర-చీపురుపల్లి: జి.వి.ఆర్ కాలేజ్ చీపురుపల్లి పెదబాబు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన చీపురుపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ఫైనల్స్ గురువారం జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పెదబాబు యువసేన ఆధ్వర్యంలో రెడ్డి జగదీష్, పంచు నిర్వహించిన చీపురుపల్లి నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా బాలాజీ జూనియర్ కాలేజ్ వి.ఎస్. జివిఆర్ డిప్లమో ఉదిపోరులో జివిఆర్ డిప్లమోకాలేజ్ విజేతలుగా వారితో పెదబాబు యువసేన సభ్యులు రెడ్డి జగదీష్,పంచు,ఇజ్జురోజు శ్రీను, మహేష్, రాంబాబు అజయ్, రమేష్, కిరణ్, రాము హరీష్,దుర్గా, ఆదర్ష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రైతులకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర-కొమరాడ: పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి టీడీపీ అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోట వెంకటనాయుడు ను గురువారం మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం కురుపాం నియోజకవర్గం తెలుగు రైతు విభాగంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవకోటి వెంకటనాయుడు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ పాలన వచ్చిన తర్వాత రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు సాంబశివ రెడ్డి కురుపాం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు గురాన శ్రీరామమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ గొట్టాపు త్రినాథం పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మరడాన తిరుపతిరావు కొమరాడ మండల సీనియర్ నాయకులు శ్రీనుహరావు కొమరాడ మండల తెలుగు రైతు అధ్యక్షుడు బత్తిలి శ్రీను వాసురావు పాల్గొన్నారు.

స్టోన్ ప్లాంటేషన్ పనులు వెంటనే పూర్తిచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : రీ సర్వే పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ పనులను వెంటనే పూర్తిచేయాలని సర్వే అండ్ సెటిల్మెంటు కమీషనర్ సిద్ధార్థ జైన్ తెలిపారు. గురువారం జిల్లాకలెక్టరు, జాయింటు కలెక్టర్లతో రీసర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఫైనల్ ఆర్.ఒ.ఆర్ పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్దిష్ట షెడ్యూలు ప్రకారం రీసర్వే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఫైనల్ ఆర్.ఒ.ఆర్, స్టోన్ ప్లాంటేషన్, ఈ-కెవైసీ సకాలంలో పూర్తిచేస్తామని, ప్రభుత్వ భూములు, రోడ్లు గుర్తించి హద్దులు నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లారెవిన్యూ అధికారి జె. వెంకటరావు, సర్వేశాఖ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 9 బుధవారం రాత్రి బొబ్బిలి రైల్వే స్టేషన్ కు సమీపం లో బొబ్బిలి నుండి డొంకిన వలస అప్ లైన్ ట్రాక్ వద్ద రామభద్రపురం గ్రామానికి చెందిన గొర్లె చిన్నారావు(30) అనే యువకుడు..బహిర్భూమి నిమిత్తమురైల్వే పరిసర ప్రాంతానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పట్టాలు దాటుతుండగా బొబ్బిలి కి ఆనుకొని ఉన్న మలుపు వద్ద గూడ్స్ ట్రెయిన్ రాకని గమనించకపోవడం తో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు.మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు వద్ద గల ఆధార్ కార్డు,సెల్ ఫోన్ ఆధారంగా మృతుని బంధువులకు సమాచారమిచ్చి ,వారి సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేసి,శవ పంచనామా నిమిత్తం బొబ్బిలి కమ్యూనిటీ హాస్పిటల్ కి తరలించి శవపరీ క్షణానంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు బొబ్బిలి జిఆర్పిఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. కృష్ణ రావు విలేకరులకు తెలిపారు.

జగనన్నా.. ఇదేమి అన్యాయం..!

రాజన్న హయాంలో మంజూరైన ఇళ్ళకు బిల్లులేవి..? బిల్లులు రాక ఆవేదన చెందుతున్న లబ్ధిదారులు

సగంలోనే ఆగిపోయిన ఇందిరమ్మ ఇల్లు

విశాలాంధ్ర-జామి: అతని పేరు ఎన్. సన్యాసిరావు. ఇతనికి డా.వై.ఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ పథకం లో ఇళ్లు రుణం మంజూరైంది. పునాదులకు సంభందించి 9వేలు బిల్లు వచ్చింది. అనంతరం ప్రభుత్వం మారడంతో ఇతని బిల్లులు ఆగిపోయాయి. అధికారుల చుట్టూ తిరిగితే ఆప్షన్ ఇవ్వలేదని చెబుతున్నారు. ఇలా పదేళ్ళగా ఇంటిని శ్లాబ్ వేసి వదిలేసారు. అద్దె ఇళ్ళల్లో అద్దెలు కట్టలేక నానా ఇబ్బంది పడుతున్నారు. ఇది ఉదాహరణ మాత్రమే ఇటువంటి లబ్ధిదారులు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళలో చాలావరకు ఇళ్ళకు బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రాజన్న అనంతరం చంద్రబాబు ముఖ్యమంత్రి గా నాటి బిల్లులను మంజూరుచేయలేదు. అనంతరం ప్రస్తుతం గద్దెనెక్కిన జగన్మోహ నరెడ్డి సైతం పాత బిల్లులపై ఆసక్తి కనబర కుండా కొత్తగా మంజూరు చేస్తున్న లబ్ధిదారుల బిల్లులను చెల్లిస్తున్నారు. దీంతో తమ గోడు వినేవారెవరని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరుకు సంభందించి 450మందికి వివిధ దశలలో బిల్లులు అందాయి. మిగిలిన బిల్లులు ప్రభుత్వం ఇవ్వక పోవడంతో చాలావోట్ల శ్లాబులతోనే ఇళ్లను నిలిపివేసారు. మరికొంతమంది అప్పులు చేసి ఇళ్లను పూర్తి చేసుకున్నారు.

ఇంటి స్టేటస్ రిపోర్ట్ తో బాధితుడు సన్యాసిరావు

ఆప్షన్ ఇవ్వలేదు..

ఇందిరమ్మ పథకంలో భాగంగా గతంలో మంజూరైన వాటికి పాత ఇళ్ళకు బిల్లులు ఇవ్వడంలేదు ప్రభుత్వం ఆప్షన్ ఇవ్వలేదు. లబ్ధిదారులు మాచుట్టూ తిరుగున్నారు. మేం చెబుతునే ఉన్నాం. ప్రభుత్వం నిర్ణయం మేరకు వారికి చెల్లిం పులు జరుగుతాయి. కొత్త వారికి మాత్రమే బిల్లులు సకాలంలో చెల్లింపులు చేస్తున్నారు. పాత బిల్లుల జాబితా మావద్ద ఉండి. ప్రభుత్వం ఆదేశిస్తే అప్లోడ్ చేస్తాం.

- చలుమూరి వెంకటరావు, హౌసింగ్ ఎఇ

పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ గణపతి రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను విశాఖపట్నం పర్యవేక్షక ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక విభాగం అధికారి. పి.గణపతిరావు పట్టణం భోజరాజపురం హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన చేశారు. అనంతరం పట్టణం లో చేపడుతున్న అర్బన్ హెల్త్ క్లినిక్, జగనన్న కాలనీలో వాటర్ సప్లై పనులు మరియు 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు పరిశీలన చేశారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులు యొక్క టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తి చేయ వలసినదిగా సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసియున్నారు మరియు ఏఐసిస్ నిధులతో చేపడుతున్న మంచినీటి సరఫరా పథకముల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కె. దక్షిణా మూర్తి, కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక శాఖ, డిఇఇ. రవి, తదితరులు పాల్గొన్నారు.

ఈ నాలుగేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఇదేనా?

గోతులుపడిన పోతనాపల్లి రహదారి వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ల సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈ నాలుగేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఇదేనా? అని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాలకులు, ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. శృంగవరపుకోట మండలం, పోతనా పల్లి నుండి సంతగైరమ్మపేట వెళ్లే గ్రామ రహదారి వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి, గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటు గురువారం సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయంలో కోటి యాభైలక్షలు ఖర్చు పెట్టి నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం గుంతలను కూడా పూడ్చలేకపోతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ సర్పంచ్ కూనిరెడ్డి రాము, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూనిరెడ్డి ముత్యాలనాయుడు, సత్యారావు, రామచంద్రుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి ముడుపుల పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రం సీతానగరంలో సువర్ణ ముఖినది ప్రక్కన ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామిఆలయంలో తెల్లవారు జాము నుండే శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామనుజాచార్యులు పూజలను బ్రాహ్మణ వారిగా నిర్వహించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోలి భక్తులు తెలిపారు.పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసంతో పూజలు చేస్తున్నారు. స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారంతా భక్తి శ్రద్ధలతో, ఉపవాసం ఉండి పూజలు చేయడం గమనార్హం. అన్ని వర్గాలకు చెందిన భక్తజనం నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ, ప్రదక్షిణలుచేసి పూజలను నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. తర్వాత ప్రతీ గురువారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి ఆలయకమిటీ సన్నాహాలు చేస్తున్నారని అర్చకులు తెలిపారు.

చిన్ననాటి నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో రింగురోడ్డు నారాయణ పాఠశాల పైడితల్లి భవన్లో పాఠశాల క్లబ్ సంస్థాపన కార్యక్రమం జరిగింది. ఇన్వెస్టిచ్యూర్ సెర్మనీ ముఖ్యఅతిథిగా ఒకటవ పట్టణ సి.ఐ డా. బి. వెంకటరావు, అతిథిగా ఆర్.ఐ యస్. రాజేష్ విచ్చేసారు. పాఠశాల హైస్కూల్ కో-ఆర్డినేటర్ జయ వెంకట్, ప్రైమరీ కో-ఆర్డినేటర్ దమయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన హెడ్బాయ్, హెడ్ గర్ల్ గా ఎన్నికలలో విజయం సాధించిన బాల బాలికలను పాఠశాల నాయకులుగా నియమిస్తూ, వారి బాధ్యతలను తెలియజేస్తూ వారికి బ్యాడ్జీలను ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుకాబట్టి చిన్నతనం నుండే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి అని బీ క్రమశిక్షణ, పెద్దల యందు గౌరవం అనేది అలవాటు చేసుకోవాలి. దేశప్రగతికి విద్యార్థులే మూల స్తంభాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి దేవి, ఆర్ ఐ రాజేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల నాయకత్వలక్షణాలను అలవర్చుకోవాలన్నారు సక్రమమైన నడవడికను కలిగి ఉండాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

అర్చకుని పై దాడి చేసిన వైసిపి నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: భీమవరం సోమేశ్వరాలయంలో అర్చకునిపై దాడి చేసిన వైసిపి నాయకుడిపై చర్యలు తీసుకోవాలంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని బ్రాహ్మణ వెల్ఫేర్ జిల్లా పూర్వ సమన్వయకర్త పేరి రామయ్య పంతులు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులపై వైసీపీ నాయకుల అరాచకాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన భీమవరం సోమేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడిపై ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ భర్త అరాచకంగా యజ్ఞోపవీతాన్ని తెంపి భౌతిక దాడికి చేయడం దారుణమని ఖండించారు. ఈ దాడి యావత్ హిందూ సంప్రదాయం, హిందూ దేవాలయాల మీద దాడిగా పరిగణిస్తు వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత హిందూ ధర్మం మీద, దేవాలయాలు, బ్రాహ్మణ జాతి మీద దాడులు జరుగుతున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ దాడికి సంబంధించి దేవాలయ కమిటీ చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

నులిపురుగుల నిర్మూలన మాత్రలు పిల్లలు తప్పక వేసుకోవాలి

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని అన్ని పాఠశాలలో చదువుతున్న 19ఏళ్ల లోపు విద్యార్థులు, పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వైద్యులు శిరీష ఉషారాణి రాధాకాంత్ లు, మండల విద్యా శాఖ అధికారులు సూరిదేముడు, వెంకట రమణలు తెలిపారు గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేయకుంటే పలు వివిధమైన ఇబ్బందులు ఉండవని, ఇబ్బందులు తలెత్తిన వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగులవలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లలో శాంతి చర్యలు చేపట్టాలి

టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మణిపూర్ అల్లర్లలో శాంతి చర్యలు చేపట్టాలని గురువారం టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత 80 రోజులుగా అల్లర్లు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం సరిగ్గా స్పందించకపోవడం దురదృష్టకరమని పౌరులు, జాతులు తెలుగా విడిపోయి ఒకరికొకరు తీవ్రంగా నష్ట పరుచుకుంటున్నారు ఇది కాలక్రమేనా సివిల్ వార్గా మారబోతుందని ఈ రకమైన పరిస్థితి భిన్నత్వంలో ఏకత్వంనకు శోచనీయమని అల్లర్లు జరుగుతున్న తీరుని చూస్తే రిజర్వేషన్ అంశాలు మతాలు మధ్య గొడవలకు కారణం అవుతుందన్నారు. ఇది లౌకిక రాజ్యం యొక్క స్ఫూర్తిని దెబ్బతీస్తుందని కావున డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి పరిస్థితులను అదుపులోకి తీసుకురావాలని కోరారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జె.హరిత, బి.శిరీష ఆధ్వర్యంలో ఎంపీడీఓ కె.శేషుబాబు, ఎంఈఓ కె.నరసింగరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్.ఎం ఎం.శ్రీను సమక్షంలో విద్యార్థులకు మాత్రలు అందజేసి గురువారం మింగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ పీహెచ్సి పరిధిలో ఉన్న 87 అంగన్వాడీ కేంద్రాలు, 56 పాఠశాలలు, 9జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఒక పాలిటెక్నిక్, ఒక ఐటీఐ మొత్తం 16 సెంటర్ల పరిధిలో 16,259 మాత్రలకు గాను 15,848 పంపిణీ చేసి మాత్రలు మింగించినట్లు వెల్లడించారు.

జలదాత సుఖీభవ...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అన్నదానం, విద్యాదానం చేసేవారిని తరచూ చూస్తుంటాం. కానీ జలదాతలు అరుదుగా వుంటారు. కారణం తీవ్ర మంచినీటి ఎద్దడి అని చెప్పవచ్చు. పట్టణంలోని వి.టి.అగ్రహారంకు చెందిన మండవిల్లి వెంకటరాజు తమ తల్లిదండ్రులు కీ.శే.పైడితల్లి, సుగుణవతి జ్ఞాపకార్థం ఐదు కుళాయిలు ఒకే ప్రదేశంలో ఏర్పాటుచేసి వాటికి శుద్ధజల యంత్రాలు సమకూర్చారు. వీటిని స్థానిక 26వ కార్పొరేటర్ బాలి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో మంచినీటి ఎద్దడి లేకుండా తన స్వంత ఖర్చులతో కుళాయిలు ఏర్పాటు చేసిన వెంకటరాజు కుటుంబ సభ్యులను అభినందించారు.

గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ అరుణ్ కుమార్ నాయుడు

విశాలాంధ్ర-కొమరాడ: ప్రతి గర్భిణీ జాగ్రత్తలు పాటిస్తూ పోషకాహారం తీసుకోవాలని ప్రతినెల గర్భిణీలకు తనిఖీల్లో భాగంగా గురువారం కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్ కుమార్ నాయుడు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం జలుబు దగ్గు తలనొప్పి లాంటి కేసులు ఉంటే ప్రతి ఒక్కరూ వైద్యుల సంప్రదించాలన్నారు అలాగే గర్భిణీలకు రక్తం 10 పాయింట్లు తక్కువ కాకుండా జాగ్రత్తపడాలి మరియు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్ టాబ్లెట్ ప్రతి ఒక్కరూ కూడా పిల్లలకి వేయించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందికి ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎకనామిక్స్ సబ్జెక్టును సులభతర రీతిలో ప్రింటింగ్ చేసి పేద విద్యార్థులకు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం సివిక్స్, హెచ్ఈసి విద్యార్థిని, విద్యార్థులకు ఎకనామిక్స్ స్టడీ మెటీరియల్ సులభమైన రీతిలో ప్రింటింగ్ చేయించి ఉచితంగా 70 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు 70 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఎకనామిక్స్ లెక్చరర్ తెర్లి రవికుమార్ ప్రిన్సిపాల్ జంజేటి రామారావు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని, పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం చాలా ఎంతో గొప్ప విషయమని ఈసందర్భంగా అధ్యాపకులు తెర్లి రవికుమార్ ను అభినందించారు. ప్రిన్సిపాల్ తో పాటు గా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. కళాశాలలో ఇలాంటి వ్యక్తులు ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లావు తాతబాబు, తేజ, శ్రీనివాసరావు, తవిటినాయుడు, శర్మ, లక్ష్మణరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టొయోటా రూమియన్ ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీ కే ఎం) సరికొత్త టొయోటా రూమియన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటిలేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎం పీ వీ గా నిలుస్తుందని టీ కే ఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎంపివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ అధిక్యాన్ని మార్కెట్లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నారు. బీఎంపీవీ విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ, సౌలభ్యం, సౌకర్యం సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్ఠాత్మక కస్టమర్ అనుకూలమైన ఎంపికను అందజేస్తుందన్నారు. ఇది అత్యుత్తమ పనితీరు, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో కూడిన కాంపాక్ట్ ఎం పీ వీ విభాగంలో వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను సమర్థవంతంగా తీరుస్తుందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్లో నియో డ్రైవ్ (ఐ ఎస్ జి) టెక్నాలజీ ఈ- సీ ఎన్ జీ టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కె సిరీస్ 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ వుందని చెప్పారు.

నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రతి ఒక్కరూ నులిపురుగుల నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. గురువారం పట్టణంలో గల వేణుగోపాల మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిల్లలలో ఏర్పడే నులిపురుగుల సమస్యను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని. అందులో భాగంగానే అన్ని పాఠశాలల్లో పిల్లలకు మందులు పంపిణీ చేయడం చేయడం జరుగుతుందన్నారు. విద్యా ర్థులతో నులిపురుగుల మందులు వాడడం ద్వారా రక్తహీనతను నివారించడంతోపాటు పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుందని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే చే నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు బొత్స రమణమ్మ, తెంటు పార్వతి,శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు,డాక్టర్ రవికుమార్,వైసీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామచంద్రం పేట లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-భోగాపురం : పేద ప్రజల జీవితాలలోకి సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపారని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలో రామచంద్రం పేట, కోటపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆయా కుటుంబాలకు పథకాలతో ఎంత లబ్ధి పొందారో వివరిస్తూ సీఎం వైఎస్ జగన్ స్వహస్తాలతో రాసిన లేఖను, నవరత్నాల బుక్ లెట్ ను అందించారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. మరో సారి ఆశీర్వదించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, పడాల భాస్కరప్రకాష్,ఎమ్మార్వో బంగార్రాజు, ఎంపిడిఓ అప్పలనాయుడు, సర్పంచ్ చుక్క దేముడు, సర్పంచ్ ఎం పి టి సి దంతులూరి సూర్యనారాయణ రాజు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మణిపూర్ మారణ కాండకు నిరసనగా దళిత, గిరిజన, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ జేఏసిల 'శాంతి ర్యాలీ'

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మణిపూర్ మారణ కాండకు నిరసనగా జిల్లా కేంద్రం లో గురువారం దళిత, గిరిజన, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ జేఏసి ల ఆధ్వర్యంలో భారీ 'శాంతి ర్యాలీ' ను చేపట్టారు. కోట కూడలి వద్ద నుంచి మొదలైన ఈ శాంతి ర్యాలీ మూడు లాంతర్లు, గంట స్తంభం, ఎన్ సి ఎస్ రోడ్డు, మైసూర్ కూడలి, కంటోన్మెంట్ న్యూ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీలో దాదాపు 5 వేల మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణిపూర్ ఘటనపైన, అక్కడి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరిపైన ఐక్య గళాన్ని గర్జించారు. మణిపూర్ లో బీజేపీ ప్రభుత్వం గద్దె దిగాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని నినదించారు. ఈ దేశంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులంతా కలిసి మెలిసి జీవిస్తున్నామని చాటి చెప్పేందుకు ఈ శాంతి ర్యాలీను చేపట్టామన్నారు. మణిపూర్ బాధితులకు దేశమంతా బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మణిపూర్ లో శాంతిని నెలకొల్పా లని డిమాండ్ చేశారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ నజీర్ నేతృత్వం వహించగా క్రైస్తవ సంఘాల ప్రతినిధులు డా.ఆర్ ఎస్ జాన్, ప్రేమానందం తోడ్పాటును అందించారు. జిల్లాలోని దళిత, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ అసోసియేషన్లు, సంఘాలు నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. చివరగా కలెక్టరేట్ వద్ద కొద్ది సేపు నిరసన ప్రదర్శన చేసిన అనంతరం అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీ నిర్వాహకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని నినదించారు. కాగా కలెక్టరేట్ వద్ద బీజేపీ మరో కార్యక్రమాన్ని తలపెట్టిన దరిమిలా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా డిఎస్పీ గోవింద రావు నేతృత్వంలో సిఐలు వి వెంకట్ రావు, తిరుపతి రావు, భాస్కర్ రావు తదితరులు కృషి చేశారు.

4,834 కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

సంస్కృత పాఠశాల వేదికగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం భాగస్వామ్యమైన డీఎం&హెచ్ఓ, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 4,834 కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా చేపట్టారు. స్థానిక మహారాజ సంస్కృత ఉన్నత పాఠశాల వేదికగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఎస్.భాస్కరరావు, స్థానిక కార్పొరేటర్ సుమతి, ఇతర వైద్యాధికారులు పాల్గొని జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానికంగా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ నులి పురుగుల నివారణ ద్వారా చిన్నారుల ఆరోగ్యానికి పూర్తి రక్షణ లభిస్తుందని రక్తహీనత సమస్యలు తొలగిపోతాయని అన్నారు. 1-19 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు 400 గ్రా. మాత్రలు వేయటం ద్వారా బంగారు భవిష్యత్తును అందించవచ్చని హితవు పలికారు. ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా పిల్లల్లో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని, చురుగ్గా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సంపూర్ణ ఆరోగ్యంతో చదువుపై ఏకాగ్రత పెట్ట గలరని, కావున తప్ప కుండా 1-19 సంవత్సర రాల లోపు వయసు కలిగిన పిల్లలను ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 4,834 కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టామని ఒకే రోజు 3.60 లక్షల మంది పిల్లలకు మాత్రలు అందజేసేందుకు లక్ష్యం ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. ఈ రోజు మిగిలిపోయిన వారికి 17వ తేదీన ప్రత్యేక డ్రైవ్ ద్వారా మాత్రలు అందజేస్తామని డీఎం&హెచ్ఓ స్పష్టం చేశారు. స్థానిక ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ దాదాలి సుమతి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎం&హెచ్ఓతో పాటు స్థానిక ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ దాదాలి సుమతి, డిప్యూటీ డీఎం&హెచ్ఓ డా. రవి కుమార్, సంస్కృత ఉన్నత పాఠశాల హెచ్.ఎం. లలిత కుమారి, ఇతర ఉపాధ్యాయులు, డెమో చిన్నితల్లి, ఎపిడెమిక్ సెల్ ఇన్చార్జి సత్యనాజ్, ఆర్.బి.ఎస్.కె. ఇన్చార్జి లోకనాథ్ ప్రశాంత్, రమణ, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

14న సంగీత కళాశాల ఆధ్వర్యంలో నా మట్టి-నా దేశం

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 14, 15 తేదీల్లో మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో, నా మట్టి-నాదేశం, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎల్ఎన్ శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు సుమారు వంద మంది విద్యార్థులతో, జాతీయ జెండా చేతబూని కళాశాల నుంచి ఎత్తుబ్రిడ్జి, కోట జంక్షన్, గురజాడ స్వగృహం, బిఎస్ఎన్ఎల్ మీదుగా తిరిగి కళాశాల వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా 15వ తేదీ నాడు కళాశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

అధికారుల పర్యవేక్షణ పెరగాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, దేవి

టిహెచ్ఆర్ రేషన్ పంపిణీ భేష్

మధ్యాహ్న భోజనపథకం నిర్వహణపై అసంతృప్తి

విశాలాంధ్ర-విజయనగరం: పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లు, ఎంఎల్ఎస్ పాయింట్లపై అధికారులు పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి, జి.దేవి అన్నారు. జిల్లా పర్యటన అనంతరం, కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులతో గురువారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తాము క్షేత్రస్థాయిలో గమనించిన అంశాలను వివరించారు. మధ్యాహ్న భోజన పథకంలో, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం చక్కని మెనూ అమలు చేస్తోందని, బడ్జెట్‌ను పెంచి, బిల్లులను కూడా త్వరగానే చెల్లిస్తోందని అన్నారు. అయితే ఈ పథకం అమల్లో క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని కమిషన్ సభ్యులు అన్నారు. ప్రభుత్వం వంటకు కావాల్సిన ఆహార పదార్థాలను అందిస్తున్నా, నిర్వాహకులు వంట సరిగ్గా చేయడం లేదని అన్నారు. మెనూను మార్చడం, చక్కని పోషక పదార్థాలను అందించడం తదితర కారణాలవల్ల, దాదాపు 80 శాతానికి పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు సిద్దంగా ఉన్నప్పటికీ, వంట రుచికరంగా చేయకపోవడం వల్ల తినలేకపోతున్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా వంట చేయడం లేదని, అరకొరగా వడ్డిస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల నాణ్యత చాలా అధ్వాన్నంగా ఉందని, విద్యాశాఖాధికారులు, హెచ్ ఎంలు పర్యవేక్షణ పెంచి, రుచికరంగా వంట చేసేలా చూడాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని శతశాతం తీసుకొనేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో టేక్ హెూమ్ రేషన్ పంపిణీ విధానం బాగుందని, రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై దృష్టి పెట్టాలని, పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సరుకుల స్టాకు విషయంలో లోపాలను గుర్తించినట్లు చెప్పారు. కెజిబివిల్లో సరకులు పూర్తిగా అయిపోయిన వారం రోజులవరకూ, కొత్త సరుకులు రావడం లేదని, దీనివల్ల విద్యార్థులకు కొన్నిరోజులపాటు భోజనం సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లనుంచి హాస్టళ్లకు ఆహార పదార్థాల సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. కొన్ని హాస్టళ్లలో ముదిరిపోయిన కూరగాయాలతో, నాసిరకంగా వంట చేస్తున్నారని చెప్పారు. మరికొన్ని చోట్ల మాత్రం ఆహార సరఫరా బాగుందని, తాజా ఆహార పదార్థాలను అందిస్తున్నారని అన్నారు ఈ లోపాలను సరిచేయాలని కోరారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద కాటాలు సక్రమంగా లేవని, ఎండియు వాహనాలకు కొంత తక్కువ తూకంతో బియ్యం అందుతున్నాయని చెప్పారు. వీటిని సరిదిద్దాలని సూచించారు. తమ పర్యటనలో జిల్లా అధికారులు పాల్గొనకపోవడం పట్ల

కమిషన్ సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కె.మధుసూదనరావు, డిఎం సివిల్ సప్లయిస్ మీనాకుమారి, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, విద్యాశాఖ సహాయ సంచాలకులు బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, ఆహార భద్రతాధికారి వెంకటరమణ, సివిల్ సప్లయిస్, ఐసిడిఎస్, విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాండ్రంగి వార్డు ఎన్నికలో టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవం, లొట్లపల్లిలో 4నామినేషన్లు

విశాలాంధ్ర-జామి: మండలంలోని ఖాళీగా ఉన్న వార్డులకు ఎన్నికలను నిర్వహించేందుకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. గురువారం నాటికి చివరి తేదీ కావడంతో నామినేషన్‌లను మండల అధికారులు స్వీకరించారు. మండలంలోని తాండ్రంగి పంచాయితీ లోని 7వ వార్డుకు, లొట్లపల్లిలోని 10వ వార్డునకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. గురువారం సాయంత్రం నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. తాండ్రంగికి ఒక్క నామినేషన్ మాత్రమే రాగా, లొట్లపల్లిలో మాత్రం నాలుగు నామినేషన్‌లు వచ్చాయి. దీంతో తాండ్రంగి వార్డు ఎన్నిక ఏకగ్రీవం దాదాపు అయినట్లే. ఇక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన చలుమూరి లక్ష్మి వార్డు మెంబర్‌కు నామినేషన్ వేసారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో అధికార పార్టీ హవా ఉందని చెప్పుకుంటున్న నేతలు ఈఒక్కవార్డులో అభ్యర్థిని కూడా నిలబెట్టుకోలేక పోవడం విశేషం. శుక్రవారం నామినేషన్‌ల స్క్రూట్నీ జరగనుందని అధికారులు తెలిపారు..

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్.సిహెచ్. కేశవరావు అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శారీరక మానసిక ఎదుగుదలకు, లోపాలను కలిగి ఉంటారని హెచ్చరించారు. విద్యార్థులందరూ ఆల్బండజోల్ టాబ్లెట్స్ వేసుకొని నులిపురుగుల సంక్రమమణను సులభంగా నిర్మూలించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓలు షేక్ వలి ఖాన్, కుమారి బి.సంధ్యారాణిలు మాట్లాడుతూ ఆల్బండ్ జోల్ టాబ్లెట్స్ వేసుకోవడం వల్ల కడుపులో నులిపురుగులు చచ్చిపోతాయని, దీని కారణంగా ఆరోగ్యం మెరుగవుతుందని తెలియజేశారు. ఎస్.కోట ఫీల్డ్ ఆశా వర్కర్ గౌరీశ్రీ పిల్లలందరికీ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరుపల్లిలో నేషనల్ డి వార్మింగ్ డే

విశాలాంధ్ర -గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం లో నేషనల్ డి వార్మింగ్ డే నిర్వహించారు ఈ సందర్భంగా బాలికలకు గురువారం మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలను జడ్పిటిసి గార తవుడు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ మరుపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి మాత్రలు వేశారు ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు.

నులిపురుగుల నివారణతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

మెరకముడిదాం: జాతీయ నులి పురుగుల దినోత్సవం లో భాగంగా గర్భం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని పాఠశాలలో కళాశాలలో మరియు అంగనవాడి సెంటర్లో గల 1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్నవారికి, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి ఎ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయుట జరిగింది.ఈ కార్యక్రమం లో 3872మంది అల్బె%శీ%డజోల్ మాత్రలు వేయడం జరిగింది.మరియు 17 8.23న ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఎం ఓ పి యూపీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ మందులు వెయిట్ వలన రక్తహీనతను నివారిస్తుంది. భాష కాలు గ్రహ్యతను మెరుగుపరుస్తుంది. పిల్లల్లో చదువులపై ఏకాగ్రతను నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే యాడాదిలోపు వయసు కలిగిన చిన్నారులు మూడు నెలల లోపు గర్భిణీలు ఈ మాత్రలు తీసుకోరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ అజయ్ కుమార్ ఎం పి హెచ్ ఓ లు ఆనంద్ మురళి పిహెచ్ఎన్ రాధాబాయి ఎం పి హెచ్ ఎస్ లో నరసింహులు నాగలక్ష్మి ఆరోగ్య సిబ్బంది పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

బెలగాం : సీతానగరం మండలం నిడగల్లు, సూరంపేట గ్రామాల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు గురువారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పాఠశాలల్లో పిల్లలు, విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు వేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా కొంత మంది పిల్లలకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు. ముందుగా పిల్లలు, విద్యార్థులకు, అదేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించే సిబ్బందికి చేతులు పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా 1సం. నుండి 19సం.వరకు పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుచున్నదని 1 నుండి 2సం పిల్లలకు అరముక్క మాత్ర పొడిచేసి, 2 నుండి 3సం. పిల్లలకు ఒక మాత్ర పొడి చేసి మరియు 3 నుండి 19సం. వారికి ఒక మాత్ర వేసి బాగా నమలమని చెప్పి వేయించడం జరుగుతుందన్నారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వలన నీరసంగా ఉండటమే గాక శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. ఈ లోపాలను నివారించదానికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శివున్నాయుడు, ఎ.రూపావతి, సూపర్ వైజర్లు జయగౌడ్, గోపాలరావు, వైద్య సిబ్బంది గౌరీశ్వరి, శ్రావణి, ధరణి, అంగన్వాడి సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం రావు వారి వీధిలో ప్రజా కంపెనీ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నా యని స్థానికులు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ కు సమాచారం అందించడంతో నాయుడు సిబ్బందితో వెళ్లి చీపురుపల్లి నర్సింగ్ రావు ఇంట్లో 35 బస్తాల్లో 1600 కేజీలు ప్రజా పంపిణీ బియ్యం ను స్వాధీనం చేసుకుని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు ఆదేశాల మేరకు చీపురుపల్లి నర్సింగరావు 6 ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ బియ్యాన్ని కార్డుదారులు అమ్మిన కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ..

గిరిజన సమస్యల పై చంద్రబాబు కు వినతి

విశాలాంధ్ర-బెలగాం : పలు గిరిజన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందజేసినట్లు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎఎన్ఎంలను నియమించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, పెండింగ్ డైట్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో డైట్, బిఈడి, బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం కళాశాలల ఏర్పాటుకు కృషి చేయాలని కోరామన్నారు. స్థానికంగా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కలిగేలా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసామని, ఐటిడిఎ నిధులు దారి మళ్ళకుండా చూడాలని కోరామన్నారు. రెగ్యులర్ గా ఐటిడిఎ పాలక వర్గం సమావేశం జరిగి, గిరిజన సమస్యలపై చర్చించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. షెడ్యూల్డ్ గ్రామాల గుర్తింపు, ప్రతీ గిరిజన గ్రామానికి రోడ్లు వేయాలని చెప్పారు. గిరిజన యువతకు రుణాలు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇచ్చే విధంగా చేయాలని చంద్రబాబు నాయుడుకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ లేదా అదే తరహాలో మరో జీవో వచ్చే విధంగా ఆలోచన చేయాలని కోరారు.

చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు

- చంద్రబాబు గత 40 ఏళ్లలో హత్య రాజకీయాలు ప్రోత్సహించలేదు.
- చంద్రబాబు, టిడిపి నాయకులు పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గు చేటు
- పుంగనూరులో సభ పెడితే వైసీపీకి వచ్చిన నష్టం ఏమిటి
- చిరంజీవి పై రాష్ట్ర మంత్రులు విమర్శలు శోచనీయం

విశాలాంధ్ర-చీపురుపల్లి : పుంగనూరు ఘటనలో వైసిపి ప్రభుత్వం తన తప్పులను కప్పి పుచ్చు కోవటానికే చంద్రబాబు, టిడిపి నాయకులు పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయం అని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. గురువారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టడం అలవాటు అన్నారు. కేసులు నమోదు లో వైసిపి కార్యకర్తలు పై నమోదు చేయకపోవడం శోచనీయం అన్నారు. చంద్రబాబు రాకకు ఒక రోజు ముందు అక్కడ వైసిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు సభ ఎలా జరుగుతుందో అని సెల్ ఫోన్లో మెసేజ్ లు చేసుకున్నారన్నారు. ఈ విషయం తెలిసిన ఇంటిలిజెన్సీ, పోలీస్ శాఖ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. చంద్రబాబు 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో హత్య రాజకీయాలు ప్రోత్సహించడం గాని, కక్ష సాధింపు రాజకీయాలు చేయటం గాని చేయలేదని అన్నారు. ప్రజాస్వామ్యంగా పరిపాలన చేయడం, ప్రజల అభివృద్ధి కొరకు పనిచేయడం జరుగుతుందన్నారు. విజయసాయి రెడ్డి రాజ్యసభలో సినిమా వారు కోసం మాట్లాడిన వాక్యాలను ఉద్దేశించి చిరంజీవి గారు మాట్లాడారు. చిరంజీవిని ఉద్దేశించి రాష్ట్ర మంత్రులందరూ ప్రవర్తిస్తున్న తీరు బాధాకరమన్నారు. రాష్ట్రంలో వైసిపి తప్పులను, అన్యాయలను ఎవరు ప్రశ్నించకూడదా అని ప్రశ్నించారు. విజయసాయి రెడ్డి గారు రాజ్యసభ లో సినిమాల గురించి మాట్లాడే బదులు, రాష్ట్రంలో ప్రజలు పడుతున్న సమస్యలైనా విద్య, వైద్యం కోసం మాట్లాడొచ్చు కదా అని హితవు పలికారు. మిమ్మల్ని ప్రశ్నించినా, మీ తప్పులు పై మాట్లాడిన వారిని ఆర్థిక ఇబ్బందులు గురి చేయడం అనేది అన్యాయం అన్నారు. ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలు వైసీపీ నాయకులు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, ఆరతి సాహు, సప్ప సూరప్పుడు, వెంపడాపు లక్ష్మనాయుడు, లెంక చిన్నారావు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు ఆహార కమిషన్ సభ్యులు రాక

విశాలాంధ్ర - పార్వతీపురం : రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు ఈ నెల 11న జిల్లాలో పర్యటిస్తారని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆహార కమీషన్ సభ్యులు ఇ. లక్ష్మీరెడ్డి, జి. దేవి జిల్లాలో పర్యటించనున్నట్లు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం, క్షేత్ర స్థాయిలో పర్యటన ఉంటుందని ఆ ప్రకటనలో వివరించారు.

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం లోని కొండవెలగాడ గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను సౌత్ సెంట్రల్ రైల్వే నలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు అభినందించారు. ఇటీవల జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో శనపతి గురునాయుడు, శనపతి పల్లవి, బెల్లాన హారిక పతకాలు సాధించారు. కోచ్ చల్లా రాము ఆధ్వర్యంలో ముగ్గురు క్రీడాకారులు గురువారం అంబళ్లను కలిశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. ఒక్కో లిఫ్టర్ కు రూ 5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. భవిష్యత్తులో వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో మరింత రాణించి గ్రామానికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అంబళ్ల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు సారిపల్లి గురునాథరావు పాల్గొన్నారు.

ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-బెలగాం: ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యమివ్వాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులకు లక్ష్యాలు నిర్దేశించాలని తెలిపారు. నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అవసరమైన పాఠశాలలలో అదనపు తరగతిగదులు, టాయిలెట్స్ నిర్మించాలని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది సర్వీసు క్రమబద్ధీకరణ, కారుణ్య నియామకాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ స్టూడెంట్ పోర్టల్ యాప్ నందు విద్యార్థుల వివరాలు కనిపించక పోవడంపై కారణాలను తెలియజేస్తూ జిల్లా విద్యార్థులు చదువుల నిమిత్తం ఇతర జిల్లాలకు వెలు తున్నారని, వారి సమాచారాన్ని స్థానికంగా తెలియజేయుట లేదని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో సమావేశం నిర్వహిస్తూ జిల్లాలో ఆసుపత్రులలో జరుగుచున్న ప్రసవాల వివరాలు ప్రతిరోజూ తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని ఆదేశించారు. విద్యార్థుల వివరాలను సచివాలయం వారీగా అందించాలని విద్యాశాఖాధికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బగాది జగన్నాథరావు, డిఆర్ డిఎ ప్రాజక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-వేపాడ : మండల రైతాం గమంతా ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామ్యం కావాలని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ కె సన్యాసమ్మ కోరారు. మండలంలోని కుమ్మపల్లి క్లస్టర్ పరిధిలోని చినగుడిపాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కాంపాక్ట్ బ్లాకులో గురువారం రైతుల సమక్షంలో ద్రవ జీవామృతం తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట వృద్ధి చెందడానికి జీవామృతం గ్రోత్ ప్రమోటర్స్ అయిన మీనామృతం, నిమ్మరసం, కోడి గుడ్ల ద్రావణం వాడుకపై రైతులు అవగాహన చేసుకోవాలన్నారు. అలాగే తెగుళ్లు, పురుగుల నివారణకు వివిధ ఆకులతో తయారు చేసిన కషాయాలను వాడి ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టి పూర్తి స్థాయిలో సాగు చొరవ చూపేలా కృషి చేస్తున్నామని యాంకర్ సన్యాసమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు, ఐసిఆర్పీ గోకేడ వెంకటరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తోనే రైతులకు లబ్ధి

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: రైతులు వ్యవసాయ పథకాల లబ్ధి పొందాలంటే ఈ పంటలో రైతులు వేసిన పంటలను అన్నింటిని తప్పనిసరిగా నమోదు చేయించాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు పనుకు వలస లో ఈ పంట నమోదును పరిశీలిస్తూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఎలాంటి తప్పులు లేకుండా ఈ పంటను నమోదు చేయాలని ఈ విషయమై రైతులలో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కోరారు. పంటల భీమా పంట నష్ట పరిహారాలు పంటల కొనుగోలు వ్యవసాయ రుణాలు ఎరువుల సరఫరా వంటి పథకాల లబ్ధికి ఈ పంట నమోదు తప్పనిసరినీ అన్నారు. కాబట్టి ఈ పంట ప్రారంభం అయిన విషయాన్ని రైతులకు అన్ని రకాల మాధ్యమాల ద్వారా తెలియజేయాలని లేనియెడల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వి ఏ ఏ లను ఆదేశించారు ఈ సంవత్సరం నుండి రైతుల పంట పొలాలు జియో టాకింగ్ విధానం ద్వారా ఈ పంటలో నమోదు కాపడతాయని ప్రతి పంటను ఈ పంటలో తప్పనిసరిగా నమోదు చేయించుకుని ఈ కేవైసీ చేయించుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు ముందుగా పంటల వారి వివరాలను సేకరించుకుని ఆ తదుపరి తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయాలని రైతులను తప్పనిసరిగా భాగస్వాములుగా చేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు వినోద్ కుమార్ నాగమణి బాలకృష్ణ మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూర్మరాజుపేట లో నాభూమి నాదేశం

విశాలాంధ్ర:-సాలూరు రూరల్: స్వచ్ఛమైన గాలి సారవంతమైన భూమి భావితరాలకు అందించడం నాభూమి నాదేశం కార్యక్రమం ద్వారా సాధ్యపడుతుందని వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ అన్నారు.గురువారం మండలంలో కూర్మరాజుపేట గ్రామంలో ఎంపిడిఓ రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాభూమి - నాదేశం శిలాఫలకాన్ని వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదీకి అమృత్ మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈ ఏడాది నాభూమి - నాదేశం కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమం ఆగస్ట్ 15 వ తేదీవరకు కొనసాగుతాయన్నారు. ప్రతీరోజూ ప్రతిక్షణం శరీరంలో ప్రతీ అణువు మాతృభూమి కోసం జీవించడమే స్వాతంత్ర్యసమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు.సమరయోధుల గుర్తుగా మొక్కలు నాటడం తో పాటు,సచివాలయ సిబ్బంది,గ్రామం లోని నాయకులతో కలసి పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని రుచి చూశారు.ఈ కార్యక్రమం లో ఈయనతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ లు పాల్గొన్నారు.

టీడిపిలో చేరిన మాజీ సర్పంచ్ గాజాపు

విశాలాంధ్ర- సీతానగరం/ మక్కువ: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో పలువురు నాయకులు టీడిపిలో కలిశారు. మండలంలోని నిడగల్లు గ్రామ మాజీ సర్పంచ్ గాజాపు తాతబాబు, తెంటు శ్రీనివాసరావులు చేరారు. ఇటీవల టీడీపీ కొత్తనియోజకవర్గ ఇంచార్జి బోనెల సమక్షంలో పాపమ్మవలస సర్పంచ్ గౌరు నాయుడు టీడీపిలో చేరిన సంగతి తెలిసిందే. మక్కువలో.. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి , గుళ్లవేణుల ఆద్వర్యంలో మక్కువ మండలానికి చెందిన వైఎస్సార్సీపీనేత మావుడి ప్రసాద నాయుడు, సీపీఎం నుండి చింతల తవిటి నాయుడు,కర్రి రామ్మూర్తి, ముచ్చి జగన్నాథం, బూరాడ గౌరు, పువ్వల భాస్కరరావు, కొయ్యన శ్రీనివాసరావు, మువ్వల సుందర్రావు, కోయ్యాన తవిటి నాయుడు, రొంపడొలస సోమనాయుడు తోపాటు నంద, మర్కొండపుట్టి గిరిజనులు పెద్ద ఎత్తున టీడీపీ అదినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపిలోచేరారు.

మారుమూల గిరిజన గ్రామానికి

మూడు నెలల్లో బిటిరోడ్డు వేయించిన ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-సీతానగరం: నియోజక వర్గంలోని ఎమ్మెల్యే జోగారావు చేస్తున్న అభివృద్ధి పనులు, మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలుచూసి తమ నాయకుడికి విభిన్న రీతిలో కృతజ్ఞతభావాన్ని ఊరిలోఉన్న ప్రజలంతా కలిసికట్టుగా చేస్తున్న సత్కారాలు,సన్మానాలుచూసి ఎమ్మెల్యే ఫిదా అవుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనకుఇచ్చిన అపూర్వ అవకాశాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవడంవల్లనే ప్రజల అనురాగాలు, అభిమానాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇటీవల బలిజిపేట మండలంలోని నూకలవాడలో పల్లకిపై కూర్చోబెట్టి గ్రామానికి ఘన స్వాగతంపలికి సత్కారాలుతో తీసుకొని వెళ్లగా, మరొకసారి ఇదేమండలంలోని పి. చాకరపల్లి గ్రామంలో అంతా కలిసికట్టుగా తనకు గుర్రపుబగ్గీపై తీసుకుని వెళ్లి పాలాభిషేకంచేసిన అంశాన్ని తాను మర్చిపోకముందే గురువారంనాడు సీతానగరం మండలంలోని మారుమూల గిరిజనగ్రామమైన రేపటివలసలో గ్రామస్తులంతా కలసికట్టుగా గుర్రంపై కూర్చోబెట్టి పులుగుమ్మి నుండి రేపటివలసవరకు రెండుకిలోమీటర్ల పొడవున పూలుజల్లుతూ ఘనస్వాగతం పలికారు.గురువారం ముందుగా పులిగుమ్మి కూడలివద్ద రేపటివలసకు నిర్మించిన బిటిరోడ్డును ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభం చేశారు.ఈసందర్భంగా రేపటివలసలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మూడునెలలు క్రిందట ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగ గ్రామంలోగల 70కుటుంబాలకు చెందిన అందరూకూడా తమ గ్రామానికి రోడ్డులేక పోవడం కలిగిన ఇబ్బందులు చెప్పారని తెలిపారు. దీంతో వారంరోజుల్లో రోడ్డుకు శంకుస్థాపన చేస్తానని చెప్పగా ఇదే మాటలను గత ముప్పై ఏళ్లనుండి రాజులు, రాజకీయ నాయకులు ఇలాగే చెప్పడం చేస్తున్నారని తెలిపారన్నారు. దీంతోవారం రోజులలోపు ఒకేఒక్క గ్రామానికి కోటి 26లక్షలు మంజూరు చేయించి రెండు కిలోమీటర్ల బిటిరోడ్డుకు శంకుస్థాపన చేసిన సమయంలో వారి ఆనందంకు అవదులు లేవన్నారు. మూడు నెలలువ్యవదిలోపు రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించడంతో గుత్తేదారు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇటీవల పెద్ద ఎత్తున లింకురోడ్లు నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామపెద్ద బేతనపల్లి అప్పలనాయుడు, బేతనపల్లి వినయ్,గ్రామస్తులు,మహిళలు ఎమ్మెల్యే జోగారావుకు కృతజ్ఞతలు తెలిపి ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. తమకు రోడ్డు వస్తాదని కలలో కూడా ఊహించలేదని, ఎమ్మెల్యే జోగారావు వల్లనే సాధ్యం అయిందన్నారు. ఎమ్మెల్యే జోగారావుతో పాటు రోడ్డుపనులు నాణ్యతగా మూడు నెలల్లో పూర్తి చేసిన గుత్తేదారు దండు శివరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, సీతానగరం, పార్వతీపురం మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, తామరకండి గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి,కో ఆపరేటివ్ ప్రెసిడెంట్, రేపటి వలస గ్రామస్థులు పాల్గొన్నారు.పార్వతీపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్‌లు స్వీకరణ

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు నెంబర్ పదవుల ఎన్నికలకు సంబంధించి గంట్యాడలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో గురువారము వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో పోటీ బరిలో ఉన్న అభ్యర్థులు 12 నామినేషన్లు దాఖలు చేశారు. పెంట శ్రీరాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఆరు నామినేషన్లు పెంట శ్రీరాంపురం గ్రామపంచాయతీలోని రెండవ వార్డ్ పదవికి నాలుగు నామినేషన్లు జగ్గాపురం గ్రామపంచాయతీను రెండవ వార్డుకు సంబంధించి రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. పెంట శ్రీరాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి వైసీపీ మద్దతుతో కరక గౌతమి మహాలక్ష్మి బోలెం సన్యాసమ్మలు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారిని రాములమ్మకు అందజేశారు. అలాగే పెంట శ్రీరాంపురం రెండవ వార్డ్ నెంబర్ పదవికి వైసిపి మద్దతుతో గేదెల విజయ గేదెల దుర్గమ్మ నామినేషన్ వేశారు కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పీరు బండి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి జైహింద్ కుమార్ జడ్పిటిసి అధ్యక్షులు వి.నరసింహ మూర్తి వైసిపి నాయకులు కరక మహేష్, బోలెమ్ ఎర్రి నాయుడు పాల్గొన్నారు అలాగే గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కు తెలుగుదేశం పార్టీ మద్దతుతో రొంగలరమణమ్మ కరక రామయ్యమ్మ సిరి కి సత్యవతి ఎన్నికల రిటర్నింగ్ అధికారిని రాములమ్మకు నామినేషన్ పత్రాలు అందజేశారు. పెంట శ్రీరాంపురం రెండవ వార్డ్ పదవికి టీడీపీ మద్దతుతో బండారు సూరీడమ్మ ఎద్దు బుచ్చమ్మలు నామినేషన్ వేశారు.

గడపగడపకు లో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల స్థానిక సమస్యల పై ఆరా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 25వ డివిజన్ 62వ సచివాలయం ఉల్లివీధి ప్రాంతం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఏ విధంగా చేరువవుతున్నాయి, ప్రజా స్పందన, స్థానిక సమస్యల పైన ఆరా తీయడం వంటి విశేషాలతో సందడిగా సాగింది. సమీపంలో ఉన్న అంబా భవాని ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని కళ్ళు తెరిచి తెలుగుదేశం నాయకులు ఓసారి చూడాలని హితవు పలికారు. పాత ఆర్డీవో కార్యాలయం, జనతా బజార్, కేటిల్ డిపో వంటి ఖరీదైన స్థలాలను విక్రయించిన నాటి పెద్దలు ఆయా నిధులను ఏ విధంగా ఖర్చు చేశారో,ఏం చేసారో కూడా తెలపాలని ప్రశ్నించారు. స్థానిక కార్పొరేటర్ యడ్ల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అవినీతి లంచగొండితనం లేకుండా ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయ ర్ ముచ్చులయ యాదవ్, జోనల్ ఇన్చార్జి బోడసింగి ఈశ్వరరావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారి శెట్టి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.